


సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 524.20 అడుగుల వద్ద ఉంది. ఎడమ కాలువకు 3,202 క్యూసెక్కులు విడుదలవుతోంది.



యార్డుకు 41,609 బస్తాల మిర్చి

కొరిటెపాడు(గుంటూరు): మార్కెట్ యార్డుకు మంగళవారం 41,609 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 40,670 బస్తాలు అమ్మకాలు జరిగాయి.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద మంగళవారం 716 క్యూసెక్కులు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 760 క్యూసెక్కులు వదిలారు.

న్యూస్‌రీల్

గురుకుల పాఠశాలలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

చిలకలూరిపేటటౌన్: ఏపీ బాలుర గురుకుల పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయటానికి వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. రాజాపేట గురుకుల పాఠశాలలో పనిచేయటానికి పీజీటీ ఫిజికల్ సైన్స్, పీజీటీ ఇంగ్లిషు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు ఎమ్మెస్సీ బీఈడీ , ఎంఏ బీఈడీ అర్హత కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సర్టిఫికెట్ జిరాక్సు కాపీలతో స్కూల్ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని కోరారు. పురుష అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.

నేడు చిన్నగంజాంలో జగనన్నకు చెబుదాం

బాపట్ల: జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం మండల కేంద్రం చిన్నగంజాంలో బుధవారం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఒక ప్రకటనలో తెలియజేశారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు చిన్నగంజాంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలందరూ వినియోగించుకోవలసిందిగా కలెక్టర్ తెలిపారు.

ఓటు హక్కు కోసం యువత ముందుకు రావాలి

గుంటూరు జాయింట్ కలెక్టర్ రాజకుమారి

గుంటూరు వెస్ట్ : ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, విద్యాలయాలు, విశ్వవిద్యాలయాల్లోని యువత ఓటు హక్కు నమోదుకు ముందుకు రావాలని, అధికారులు దీనిపై అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుంచి నిర్వహించిన సమావేశంలో జేసీ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్–2024లో భాగంగా జిల్లాలోని స్వీప్ నోడల్ అధికారులు, ఈఆర్వో, ఏఈఆర్వోలు విద్యాలయాలకు వెళ్లి సిబ్బందితో, విద్యార్థులతో సమావేశం నిర్వహించాలన్నారు. యువతను తప్పకుండా ఓటరుగా చేర్పించే విధంగా కృషి చేయాలన్నారు. దీనికి సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించాలన్నారు. జనవరి 1, 2024న ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తారని పేర్కొన్నారు.

సమగ్ర శిక్షలో ఏపీఓ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు ఎడ్యుకేషన్ : గుంటూరు జిల్లా సమగ్రశిక్షలో అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఏపీవో)గా ఫారెన్ సర్వీసు నిబంధనలు అనుసరించి, డెప్యూటేషన్‌పై పని చేసేందుకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు డిసెంబర్ 4వ తేదీలోపు దరఖాస్తు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 30 నాటికి 50 ఏళ్లలోపు వయసు కలిగిన మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, ఫిజికల్ సైన్స్ సబ్జెక్టుల్లో పీజీలో ద్వితీయ శ్రేణి ఉత్తీర్ణతతో పాటు ఎంసీఏ, పీజీ డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ అర్హతలు గల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు విద్యార్హతలకు సంబంధించిన జిరాక్స్, ఇతర ధ్రువపత్రాలపై సంబంధిత అధికారి సంతకంతో డీఈవో కార్యాలయంలోని సమగ్రశిక్ష విభాగంలో అందజేయాలని సూచించారు. గతంలో సమగ్రశిక్షలో మూడేళ్లపాటు పని చేసిన పక్షంలో తిరిగి దరఖాస్తు చేసేందుకు ఆర్నెల్లు పీరియడ్ పైబడి ఉండాలని స్పష్టం చేశారు. వివరాలకు సమగ్రశిక్ష కార్యాలయంతోపాటు సమగ్రశిక్ష గుంటూరు.బ్లాగ్‌స్పాట్.కామ్ సైట్ సందర్శించాలని తెలిపారు.

12 మందికి ఎస్‌ఐలుగా ఉద్యోగోన్నతి

నగరంపాలెం: గుంటూరు రేంజ్‌లో 12 మంది ఏఎస్‌ఐలకు ఎస్‌ఐలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు ఉత్తర్వులు జారీచేశారు. ఏఎస్‌ఐలుగా విధులు నిర్వహిస్తున్న టి.మోహనరావు, జీసీఎం.దాస్, (ఎస్‌పీఎస్ నెల్లూరుజిల్లా), ఎం.పోలురాజు, జి.మురళీధర్‌రావు, ఎస్.మరియదాస్, (ప్రకాశం జిల్లా), ఇ.శ్రీనివాసరావు, జి.మీరావలి, పి.శ్యామలాదేవి, ఎం.బ్రహ్మయ్య (గుంటూరు రూరల్), ఎస్.రవికుమార్, టి.నరేంద్రకుమార్ (గుంటూరు జిల్లా), హెడ్‌కానిస్టేబుల్ (హెచ్‌సీ) పి.శ్రీనివాస రావు (ప్రకాశం జిల్లా) ఎస్‌ఐలుగా ఉద్యోగోన్నతి పొందిన వారిలో ఉన్నారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో మంగళవారం క్వింటా నిమ్మకాయల కనిష్ట ధర రూ.2,000, గరిష్ట ధర రూ.2,900, మోడల్ ధర రూ.2,400 వరకు పలికింది.

ప్రజలకు పవర్

ప్రతి ఇంటికీ నిరంతరాయంగా విద్యుత్ వెలుగులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగా గుంటూరు జిల్లాలో ఓ సబ్‌స్టేషన్ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేయగా, పల్నాడు జిల్లాలో ఉన్నతీకరించిన మరో సబ్‌స్టేషన్‌కు ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దివ్యహస్తాలు మీదుగా వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

అదే ప్రభుత్వ లక్ష్యం

- ఏఎన్‌యూలో కొత్త సబ్‌స్టేషన్ నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం వైఎస్ జగన్ శంకుస్థాపన
- కొండమోడులో ఉన్నతీకరించిన ఉపకేంద్రం ప్రారంభోత్సవం
- నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

ఉపకేంద్రంతో ఉపయోగాలెన్నో

- రూ.29.70 కోట్ల అంచనాలతో ఏఎన్‌యూలో సబ్‌స్టేషన్ నిర్మాణం
- మంగళగిరి, పెదకాకాని మండలాల పరిధిలోని అన్నివర్గాలకూ ప్రయోజనం
- వేసవికాలంలో కరెంట్ సమస్యల నుంచి విముక్తి
- కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి



సబ్‌స్టేషన్ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా తదితరులు

ఏఎన్‌యూ(గుంటూరు): పరిశ్రమలు, వ్యవసాయ, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన చర్యలు చేపడుతోందని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. మంగళగిరి, పెదకాకాని మండలాల పరిధిలో మెరుగైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా రూ.29.70 కోట్ల వ్యయంతో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్మించనున్న 132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్‌తో పాటు జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఏపీ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ చీఫ్ ఇంజినీర్ శ్యామ్ ప్రసాద్ ఏఎన్‌యూ నుంచి వీక్షించారు. అనంతరం 132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రం శిలాఫలకాన్ని కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏఎన్‌యూలోని ఉపకేంద్రంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 16 విద్యుత్ సబ్ స్టేషన్లకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన, 12 సబ్ స్టేషన్లకు ప్రారంభోత్సవాలు, రెండు సోలార్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. మంగళగిరి, పెదకాకాని మండలాల పరిధిలోని ప్రజలకు ఏఎన్‌యూ ఉపకేంద్రం ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కేంద్రానికి అనుసంధానంగా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. వేసవిలో తలెత్తే సమస్యలకూ ఈ ఉపకేంద్రం పరిష్కారంగా మారుతుందని వివరించారు. ఏడాదిలోపు సబ్ స్టేషన్ పనులు పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మురళీకృష్ణ యాదవ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు శ్రీనివాస బాబు, రవికాంత్, పెదకాకాని తహసీల్దార్ రత్నం, ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ జ్యోతి, నంబూరు ఎంపీటీసీ సుమతి, సర్పంచ్ జ్యోతి, ట్రాన్స్‌కో ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఉన్నతీకరణతో ప్రగతి

- ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, కలెక్టర్ శివశంకర్
- రూ.55.82 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రం ఉన్నతీకరణ
- అట్టహాసంగా ప్రారంభోత్సవం



సబ్ స్టేషన్ ఉన్నతీకరణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, కలెక్టర్ లోతేటి శివశంకర్

పిడుగురాళ్ల: విద్యుత్ ఉపకేంద్రం ఉన్నతీకరణ వల్ల నాణ్యమైన కరెంట్ సరఫరా సాధ్యమవుతుందని, ఫలితంగా ఈ ప్రాంతం ప్రగతికి బీజం పడుతుందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, కలెక్టర్ లోతేటి శివశంకర్ చెప్పారు. పట్టణంలోని కొండమోడు సమీపంలోని 220/132/33 కేవీ సబ్‌స్టేషన్ తోపాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12 సబ్‌స్టేషన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం వర్చువల్ విధానంలో అట్టహాసంగా ప్రారంభించారు. కొండమోడు సబ్‌స్టేషన్ నవీకరణ పనుల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, పల్నాడు కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అన్నివర్గాలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఏడు గంటలు ఉచిత విద్యుత్‌ను అందిస్తే ఇప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏకంగా పగటిపూటే 9 గంటలు నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేస్తున్నారని కొనియాడారు. కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ ఈ కేంద్రం నుంచి బెల్లంకొండ, రాజుపాలెం, మాచవరం, పిడుగురాళ్ల సబ్ స్టేషన్లకు నాణ్యమైన కరెంట్ సరఫరా అవుతుందని వెల్లడించారు. ఈ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీఓ రమాకాంత్‌రెడ్డి, తహసీల్దార్ చక్రవర్తి, ఎంపీడీఓ కాశయ్య, కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ సీపీడీసీఎల్ అధికారులు బి.శ్రీధర్, విద్యుత్ శాఖ ఎస్ఈ పి.మంగయ్య, ఈఈలు హరిబాబు, ఎస్.శ్రీనివాసరావు, జె.రాజేశ్వరి, ఎల్.అప్పారావు, టి.సైదులు, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, దాచేపల్లి జెడ్పీటీసీ మూలగుండ్ల ప్రకాష్‌రెడ్డి, కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సేవా 'రుద్ర'

భీకర వాన. ఇంటి ముందు సరదాగా ఆడుతున్న చిన్నారి ప్రమాదవశాత్తూ కాలుజారి పీకలవాగులో పడ్డాడు. రంగంలోకి దిగిన రెస్క్యూటీం చీకటి పడేసరికి చేతులెత్తేసి వెనుదిరిగింది. వెంటనే నల్లటి దుస్తులతో రంగంలోకి దిగిన పది మంది యువకులు వాగులోకి దిగి సీసాపెంకులు, ముళ్లు కాళ్లకు గుచ్చుకుంటున్నా ఓర్చుకుని పసిబిడ్డ కోసం గాలించారు. బిడ్డను ప్రాణాలతో తీసుకురాలేకపోయారుగానీ మృతదేహాన్ని మాత్రం ఆ తల్లిదండ్రులకు అప్పగించగలిగారు. వారు గుంటూరులోని రుద్ర చారిటబుల్ ట్రస్టు సభ్యులు. ప్రమాదంలో ఉన్న వారిని కాపాడడంతోపాటు అనాథ, పేద మృతుల అంతిమసంస్కారాలు చేస్తూ సేవాభావం చాటుకుంటున్నారు. అన్నదానం, రక్తదానాల్లోనూ ముందుంటున్నారు.

డబ్బు రూపేణా విరాళాలు వద్దు



ట్రస్టుకు డబ్బు రూపేణా విరాళాలు వద్దు. అంబులెన్సు, కట్టెలు, ఐస్‌బాక్సులు, ఇలా వస్తు రూపేణా దాతలు ఇస్తే స్వీకరిస్తాం. ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా సేవలు చేస్తున్నాం. ఖర్చు, శ్రమకోర్చి మనోధైర్యంతో ముందుకు సాగుతున్నాం. మా సహాయం అవసరమైన వారు ఏ సమయంలోనైనా 9700668869 నంబరుకు ఫోన్ చేస్తే చాలు. క్షణాల్లో వాలిపోతాం. మా చేతనైన సాయం చేస్తాం.

– షేక్ సుభాని, రుద్ర చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు

- రుద్ర చారిటబుల్ ట్రస్టు సంస్కారం
- పేద, అనాథ, రోడ్డు ప్రమాద మృతుల అంతిమ సంస్కారాలకు సాయం
- అన్నదానం, రక్తదానాల్లోనూ ముందంజ
- దాతలు సహకరిస్తే సేవాదీక్షలో మరింత ముందడుగు వేస్తామని ప్రతిన



అనాథ మృతదేహానికి అంతిమ సంస్కారాలు చేస్తున్న రుద్ర చారిటబుల్ ట్రస్టు సభ్యులు



రుద్ర చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ఇదే..

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): నల్లచెరువు ప్రాంతానికి చెందిన షేక్ సుభాని ఏడుగురు మిత్రులతో కలిసి 2020లో రుద్ర చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. కరోనా సమయంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నో అనాథ మృతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహించారు. అందరిచేత శభాష్ అనిపించుకున్నారు. ఆ సేవా కార్యక్రమాలకు ముగ్ధులై మరింత మంది విద్యార్థులు, యువకులు, యువతులు మేము సైతం అంటూ ముందుకు వచ్చారు. ఫలితంగా ఇప్పుడు ఆ ట్రస్ట్ సభ్యుల సంఖ్య 169 మందికి చేరింది. 2020 నుంచి ఇప్పటివరకు ట్రస్టు తరఫున సుమారు 20 వేల మృతదేహాలకుపైగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అంతేకాక మృతుల అస్థికలను కాశీకి తీసుకెళ్లి గంగలోనూ కలపడం గమనార్హం. ఎక్కడన్నా మూగజీవాలు పడి ఉన్నా.. శాస్త్రోక్తంగా అంత్యక్రియలు చేస్తున్నారు.

అన్నార్తులకు ఆసరాగా

రుద్ర చారిటబుల్ ట్రస్టు సభ్యులు పేదలు, అన్నార్తులకు ఆసరాగా నిలుస్తున్నారు. సాయంత్రం వేళల్లో అన్నదానాలు చేస్తున్నారు. సుభానితోపాటు కొందరు స్నేహితులు దీనికి ఆర్థిక సాయం అందిస్తున్నారు. రక్తదానాలూ చేస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా మాజీ డీజీపీ గౌతమ్‌సవాంగ్ చేతుల మీదుగా ''మానవత్వ ధీర'' అవార్డు అందుకున్నారు.

దాతలు సహకరిస్తే మరింత ముందుకు..

రుద్ర చారిటబుల్ ట్రస్టు బృందాన్ని ప్రస్తుతం నిధుల కొరత వెంటాడుతోంది. శ్రీనివాసపేటలోని శ్మశాన వాటికలో వీరు అనాథ, పేద మృతదేహాలకు అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్నారు. సంస్కారాలకు కావాల్సిన సామగ్రి, కట్టెలకు రూ.1200 ఖర్చు అవుతున్నాయి. ప్రస్తుతం ట్రస్టుకు మూడు అంబులెన్సులు ఉండగా, రెండు నిరుపయోగంగా మారాయి. ఆరు ఐస్‌బాక్సులు ఉన్నాయి. నల్లపాడు రోడ్డులోని రామిరెడ్డినగర్ వద్ద పరదా పట్టాలతో గుడారాన్ని వేసుకుని వీరు సేవలు చేస్తున్నారు. దాతలు సహకరించి అంబులెన్సులు, ఐస్‌బాక్సులు, కట్టెలు, ఇతరత్రా వస్తువులు అందిస్తే సేవా దీక్షలో మరింత ముందుకు సాగుతామని సభ్యులు చెబుతున్నారు.

కలలు తీర్చిన ప్రభుత్వం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, కలెక్టర్ శివశంకర్



పట్టాదారులతో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, కలెక్టర్ శివశంకర్ తదితరులు

మాచవరం: దశాబ్దాల నుంచి ఏ హక్కులూ లేకుండా భూములు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పట్టాలు అందజేసి, సుదీర్ఘ కాలంగా కంటున్న కలలను అనతి కాలంలోనే ఈ ప్రభుత్వం నెరవేర్చిందని గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చెప్పారు. పిడుగురాళ్ల మండలంలోని కామేపల్లి గ్రామంలో పోరంబోకు, అసైన్‌మెంట్ భూములు, బంజరు భూములు సాగు చేసుకుంటున్న లబ్ధిదారులకు మంగళవారం డీకే పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 30 ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న భూ సమస్యలను మూడు నెలల్లోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పరిష్కరించినట్లు చెప్పారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా ఎంతో కాలంగా భూమిని సాగు చేసుకుంటున్న సాగుదారులకు అర్హతే ప్రామాణికంగా భూ హక్కు పత్రాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఏడాదిలోగా పంపిణీ చేసిన భూములకు శాశ్వత హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పట్టాలు రాని వారికి సైతం పట్టాలు అందేలా చూస్తామన్నారు. కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 11,366 మందిని గుర్తించి భూ హక్కు పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే మండలంలోని కామేపల్లి రెవెన్యూ పరిధిలో 86 ఎకరాలు గుర్తించి, 116 మంది రైతులకు భూ హక్కు పత్రాలు అందించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రమాకాంత్‌రెడ్డి, తహసీల్దారు చక్రవర్తి, ఎంపీడీఓ కాశయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు అల్లు సత్యవతి పిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, గ్రామ సర్పంచ్ నాగుల్‌బీ సలాం, ఎంపీటీసీ పుల్లా జ్యోతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం

- ఎమ్మెల్సీ కె.కల్పలతా రెడ్డి
- ముగిసిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు
- విజేతలుగా బాలుర విభాగంలో ప్రకాశం, బాలికల విభాగంలో శ్రీకాకుళం



బాలుర విభాగంలో విజేత ప్రకాశం జట్టు



బాలికల విభాగంలో విజేత శ్రీకాకుళం జట్టు

నరసరావుపేట రూరల్: రాష్ట్రంలో విద్యతోపాటు క్రీడలకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్సీ కె.కల్పలతారెడ్డి తెలిపారు. లింగంగుంట్ల శంకరభారతీపురం జెడ్పీ హైస్కూల్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన 33వ అంతర జిల్లాల బాలబాలికల సబ్ జూనియర్ ఖోఖో పోటీలు మంగళవారం ముగిశాయి. బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా కల్పలతారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్ మాట్లాడుతూ సమష్టిగా పనిచేసి క్రీడలను విజయవంతం చేసిన శంకర భారతీపురం జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులను అభినందించారు. రాష్ట్ర జట్టు ఎంపిక విషయంలో ప్రతిభే కొలమానంగా తీసుకుని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సెలక్షన్ కమిటీ సభ్యులకు సూచించారు. డీఎస్పీ కె.వి.మాధవ్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పార్వతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ రామ్‌కుమార్, ఎంఈఓ నాగేశ్వరరావు, రొంపిచర్ల జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుభాని, పోటీల కో-ఆర్డినేటర్ రూన్సీరాణి తదితరులు పాల్గొన్నారు. ఫైనల్ పోటీలు మంగళవారం సాయంత్రం నిర్వహించారు. బాలుర విభాగంలో కర్నూలు–ప్రకాశం జిల్లాలు ఫైనల్‌లో తలపడగా ప్రకాశం జట్టు విజయం సాధించి ప్రథమ స్థానాన్ని సాధించింది. కర్నూలు ద్వితీయ స్థానం, గుంటూరు, విజయనగరం జిల్లాలకు ఉమ్మడిగా తృతీయస్థానం సాధించాయి. బాలికల విభాగంలో శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల జట్లు ఫైనల్ పోటీలో పోటీ పడ్డాయి. శ్రీకాకుళం ప్రథమస్థానాన్ని కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానాన్ని చిత్తూరు, విశాఖపట్నం, తూర్పుగోదావరి జట్లు ఉమ్మడిగా తృతీయ స్థానాన్ని పొందాయి.

కలెక్టరేట్‌లో పూలేకు ఘన నివాళులు

నరసరావుపేట: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లో ఘనంగా నివాళులర్పించారు. పూలే చిత్రపటానికి కలెక్టర్ ఎల్.శివశంకర్ పూలమాల వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పూలే బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అన్నారు. డీఆర్వో కె.వినాయకం, బాలికలు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

దరఖాస్తులకు ఆహ్వానం

నరసరావుపేట: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద చేతివృత్తుల వారు హస్తకళా నైపుణ్యంపై ఇచ్చే శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని పరిశ్రమల శాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం ఈ ఏడాది అక్టోబరులో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. శిక్షణ తర్వాత ఉపకరణాల కొనుగోలుకు రూ.15వేలు ఆర్థిక సహాయం చేస్తారన్నారు. హస్తకళాకారులు మొదటి దఫా కింద రూ.లక్ష వరకు సబ్సిడీ వడ్డీరేటుతో రుణ సదుపాయం పొందవచ్చన్నారు. రెండో దఫా రూ.2లక్షల వరకు రుణం ఇస్తారన్నారు. అర్హులైన అభ్యర్థులు మొబైల్ నంబరు అనుసంధానం చేసిన ఆధార్‌కార్డు నకలు, రేషన్‌కార్డు, బ్యాంకు పుస్తకాల నకలుతో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.

E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు [illegible] "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & ఇక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది:15-12-2023న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

ఇ-వేలం తేది&సమయం: 15-12-2023, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు

ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీతలు / హామీదారులు / సహ ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత కొ-ఆప్లికెంట్ మరియు హామీదారులు: 1) మెస్సర్స్ చెన్నయ్య & మాల్యాద్రి కాటన్ ట్రేడర్స్, రిజిస్టర్డ్ ఆఫీసు: అసైన్మెంట్ నెం.120915, తులసీరామ్ కాటన్ జిన్నింగ్ మిల్, ఎండీఆర్ ఎస్టేట్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. ప్లాంట్-హైర్ వర్క్స్ అసైన్మెంట్ నెం.120915, తులసీరామ్ కాటన్ జిన్నింగ్ మిల్, ఎండీఆర్ ఎస్టేట్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. 2) శ్రీ కత్యారి సూర్యనారాయణ (ప్రొప్రయిటర్), నివాసం: తండ్రి: కత్యారి చెన్నయ్య, హెచ్.నెం.20-12-75, 1వ లైన్, సంగడిగుంట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. 3) శ్రీ [illegible] (హామీదారు) [illegible]

రిజర్వు ధర: రూ.1,22,88,000/- ధరావత్తు: రూ.12,28,800/- బిడ్ పెంపుదల: రూ.1,23,000/-

అస్తి నెం-2: [illegible]

రిజర్వు ధర: రూ.29,07,000/- ధరావత్తు: రూ.2,90,700/- బిడ్ పెంపుదల: రూ.29,100/-

అస్తి నెం-3: [illegible]

రిజర్వు ధర: రూ.22,95,000/- ధరావత్తు: రూ.2,29,500/- బిడ్ పెంపుదల: రూ.23,000/-

2 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]

రిజర్వు ధర: రూ.6,79,000/- ధరావత్తు: రూ.67,900/- బిడ్ పెంపుదల: రూ.6,790/-

3 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]

రిజర్వు ధర: రూ.1,90,83,000/- ధరావత్తు: రూ.19,08,300/- బిడ్ పెంపుదల: రూ.1,90,830/-

4 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]

రిజర్వు ధర: రూ.20,84,000/- ధరావత్తు: రూ.2,08,400/- బిడ్ పెంపుదల: రూ.20,840/-

5 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]

రిజర్వు ధర: రూ.25,14,000/- ధరావత్తు: రూ.2,51,400/- బిడ్ పెంపుదల: రూ.25,140/-

6 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]

రిజర్వు ధర: రూ.1,64,97,000/- ధరావత్తు: రూ.16,49,700/- బిడ్ పెంపుదల: రూ.1,65,000/-

అస్తి నెం-2: [illegible]

రిజర్వు ధర: రూ.42,28,000/- ధరావత్తు: రూ.4,22,800/- బిడ్ పెంపుదల: రూ.42,300/-

అస్తి నెం-3: [illegible]

రిజర్వు ధర: రూ.35,00,000/- ధరావత్తు: రూ.3,50,000/- బిడ్ పెంపుదల: రూ.35,000/-

అస్తి నెం-4 గుంటూరు, [illegible] శ్రీనివాసరెడ్డి, తండ్రి : వెంకటేశ్వర రెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : [illegible]

రిజర్వు ధర: రూ.19,93,000/- ధరావత్తు: రూ.1,99,300/- బిడ్ పెంపుదల: రూ.20,000/-

7 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]

రిజర్వు ధర: రూ.19,60,000/- ధరావత్తు: రూ.1,96,000/- బిడ్ పెంపుదల: రూ.19,600/-

8 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]

రిజర్వు ధర: రూ.28,72,000/- ధరావత్తు: రూ.2,87,200/- బిడ్ పెంపుదల: రూ.28,720/-

9 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]

రిజర్వు ధర: రూ.30,24,000/- ధరావత్తు: రూ.3,02,400/- బిడ్ పెంపుదల: రూ.30,240/-

అస్తి నెం-2: [illegible]

రిజర్వు ధర: రూ.22,82,000/- ధరావత్తు: రూ.2,28,200/- బిడ్ పెంపుదల: రూ.22,820/-

10 ఋణగ్రహీత: [illegible]

రిజర్వు ధర: రూ.25,49,700/- ధరావత్తు: రూ.2,54,970/- బిడ్ పెంపుదల: రూ.25,497/-

11 ఋణగ్రహీత: [illegible]

రిజర్వు ధర: రూ.24,44,000/- ధరావత్తు: రూ.2,44,400/- బిడ్ పెంపుదల: రూ.24,500/-

అస్తి నెం-2: [illegible]

రిజర్వు ధర: రూ.95,47,000/- ధరావత్తు: రూ.9,54,700/- బిడ్ పెంపుదల: రూ.95,500/-

12 ఋణగ్రహీత: [illegible]

రిజర్వు ధర: రూ.1,37,75,000/- ధరావత్తు: రూ.13,77,500/- బిడ్ పెంపుదల: రూ.1,37,750/-

13 [illegible]

రిజర్వు ధర: రూ.73,43,000/- ధరావత్తు: రూ.7,34,300/- బిడ్ పెంపుదల: రూ.73,430/-

14 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]

రిజర్వు ధర: రూ.3,16,13,000/- ధరావత్తు: రూ.31,61,300/- బిడ్ పెంపుదల: రూ.3,16,130/-

15 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: 1. శ్రీ యాగంటి ప్రతాప్ కుమార్, డోర్ నెం.7-26/1, చదిటిపాలెం, గణపవరం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2. శ్రీమతి యాగంటి వెంగాయమ్మ, భర్త : యాగంటి ప్రతాప్, చదిటిపాలెం, గణపవరం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. హామీదారు: 3. శ్రీ [illegible] రెడ్డి, తండ్రి : [illegible] రెడ్డి, డి.నెం.6-121, [illegible] గుంటూరు జిల్లా - 522616.

బకాయి మొత్తం: తేది.31-05-2017 నాటికి రూ.21,98,385.10 పై + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: అస్తి-1: గుంటూరు, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, చదిటిపాలెం, డోర్ నెం.7-26/1, ఎస్.నెం.531/1 వద్ద 226.66 చ॥గజాల విస్తీర్ణంలో నివాస భవనం [illegible]

రిజర్వు ధర: రూ.14,22,000/- ధరావత్తు: రూ.1,42,200/- బిడ్ పెంపుదల: రూ.14,220/-

అస్తి-2: [illegible]

రిజర్వు ధర: రూ.11,05,000/- ధరావత్తు: రూ.1,10,500/- బిడ్ పెంపుదల: రూ.11,050/-

16 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]

రిజర్వు ధర: రూ.14,40,000/- ధరావత్తు: రూ.1,44,000/- బిడ్ పెంపుదల: రూ.14,500/-

17 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]

రిజర్వు ధర: రూ.6,09,000/- ధరావత్తు: రూ.60,900/- బిడ్ పెంపుదల: రూ.6,500/-

ఐటమ్ నెం.2: [illegible]

రిజర్వు ధర: రూ.6,09,000/- ధరావత్తు: రూ.60,900/- బిడ్ పెంపుదల: రూ.6,500/-

ఐటమ్ నెం.3: [illegible]

రిజర్వు ధర: రూ.6,30,000/- ధరావత్తు: రూ.63,000/- బిడ్ పెంపుదల: రూ.6,500/-

[illegible]

రిజర్వు ధర: రూ.42,50,000/- ధరావత్తు: రూ.4,25,000/- బిడ్ పెంపుదల: రూ.42,500/-

ఐటమ్ నెం.2: [illegible]

రిజర్వు ధర: రూ.21,25,000/- ధరావత్తు: రూ.2,12,500/- బిడ్ పెంపుదల: రూ.21,500/-

ఐటమ్ నెం.3: [illegible]

రిజర్వు ధర: రూ.21,25,000/- ధరావత్తు: రూ.2,12,500/- బిడ్ పెంపుదల: రూ.21,500/-

18 ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]

రిజర్వు ధర: రూ.1,12,00,000/- ధరావత్తు: రూ.11,20,000/- బిడ్ పెంపుదల: రూ.1,12,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.2,69,22,000/- ధరావత్తు: రూ.26,92,200/- బిడ్ పెంపుదల: రూ.2,69,220/-

అస్తి నెం.8: ప్లాంట్ & మెషినరీ

రిజర్వు ధర: రూ.2,36,24,000/- ధరావత్తు: రూ.23,62,400/- బిడ్ పెంపుదల: రూ.2,36,240/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / [illegible] **Mail ID : arb.vijayawada@unionbankofindia.bank** లో సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ఈ నోటీసు ప్రకటన పైన తెలిపిన లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 23.11.2023 & 20.11.2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ